ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 1.1.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు 2025 నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.
2. మనదేశంలో మౌలిక సదుపాయాల ఉత్పత్తి నవంబర్ లో నాలుగు నెలల్లోనే అత్యధిక స్థాయికి చేరుకుంది.
3. దేశంలో ఉన్నత విద్యా సంస్థలలో పరిశోధకులకు అంతర్జాతీయ జర్నల్స్, పరిశోధనా పత్రాలను అందుబాటులోకి తెచ్చే 'వన్ నేషన్ వన్ సబ్స్క్రిప్షన్' పథకాన్ని ప్రభుత్వం ఈరోజు నుంచి అమల్లోకి తీసుకువచ్చింది.
4. ఉత్తర భారత దేశంలో దట్టమైన పొగ మంచు అలుముకోవడంతో అనేక రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నాయి.

-----------

**NEW YEAR:** ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఈరోజు 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన సందేశంలో మన దేశానికి మరింత ఉజ్వలమైన, సమ్మిళితమైన, సుస్థిరమైన భవిష్యత్తు అందించేందుకు పౌరులు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈ సందర్భంగా ఒక సందేశం ఇస్తూ ప్రజలు కృత నిశ్చయంతో ముందుకు సాగాలని ప్రజాస్వామిక విలువలను పెంపొందించి నేషన్ ఫస్ట్ అనే విధానంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యం దిశగా ముందుకు సాగుతూ తమని తాము పునరంకితం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మన దేశ గణతంత్ర ప్రస్థానంలో ఒక కీలక ఘట్టానికి చేరుకున్నామని, రాజ్యంగ నిర్మాతలు కలలు గన్న భారత్ ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ఉపరాష్ట్రపతి చెప్పారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, సౌభాగ్యం, కొత్త అవకాశాలు, కొత్త

సంతోషాలు లభించాలని ప్రధానమంత్రి ఆకాంక్ష వ్యక్తం చేశారు.

**PM:** మన దేశం ప్రతిభకు పెద్ద ఖజానా వంటిదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు అసంఖ్యాకమైన స్ఫూర్తిదాయకమైన విజయ గాధలు మనదేశంలో ఉన్న సృజనాత్మకతను సాహసాన్ని ప్రదర్శిస్తూ ఉంటాయని ఆయన చెప్పారు. నిన్న సోషల్ మీడియాలో ఈ విషయం ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి గ్రీన్ ఆర్మీ అనే మహిళ బృందం గురించి ప్రత్యేకంగా వివరించారు వారణాసిలోని దేవరాలో ఉన్న గ్రీన్ ఆర్మీ అనే మహిళల బృందం మాదకద్రవ్యాలు జూదానికి వ్యతిరేకంగా అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు చేపడుతోందని ప్రతి ఆడపిల్ల జననాన్ని ఒక పండుగగా జరుపుకొని వరకట్న దురాచారం పై పోరాటం జరుపుతోందని ఆయన చెప్పారు. చెప్పుల తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో ప్రారంభమైన ఈ మహిళ బృందం తొలి జత చెప్పులను ప్రధానమంత్రికి పంపింది అనంతరం ప్రధానమంత్రి ఈ మహిళ బృందానికి ధన్యవాదాలు తెలియజేస్తూ అభినందన లేఖ పంపారు.

**MODI GOVERNMENT–YOUTH**: యువజనుల్లో సృజనాత్మకత, నైపుణ్య అభివృద్ధిని పెంపొందించి పారిశ్రామిక స్ఫూర్తిని ప్రోత్సహించి సాంకేతికపరమైన పెరుగుదల ద్వారా దేశ యువజనలకు సాధికారత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ అనేక విధానాలు కార్యక్రమాలను ప్రారంభించింది నరేంద్ర మోదీ ప్రభుత్వం. భారత యువజనుల కోసం అనేక కొత్త అవకాశాలు కల్పించింది మోదీ ప్రభుత్వం. మూడవ పదవీకాలంలో మొదటి వంద రోజుల్లోనే 15 వేల మంది యువజనులకు ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలు అందచేశారని ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు. నూతన విద్యా విధానం ద్వారా పరివర్తనాత్మకమైన విద్యను అందించడంతోపాటు వైద్య కళాశాలల సంఖ్యను రెట్టింపు చేశారని, భవిష్యత్తుకు గట్టి పునాది వేస్తారని ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు. విద్యకు, ఉపాధికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూడ్చేందుకు ప్రభుత్వం కోటి మంది యువజనులకు ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పిస్తోంది. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద కోటి 42 లక్షల మంది యువజనులకు శిక్షణ అందించారు. ప్రభుత్వ పబ్లిక్ పరీక్షల చట్టాన్ని ప్రవేశపెట్టడంతో పాటు భవిష్యత్తుకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ప్రాముఖ్యతను గుర్తిస్తూ విజ్ఞాన ధార పథకాన్ని కూడా ప్రవేశపెట్టి యువజనులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన రంగాల్ల కొత్త అవకాశాలను అందిపుచ్చుకునే వీలు కల్పించారు.

**INDUSTRIAI OUTPUT:** మనదేశంలో మౌలిక సదుపాయాల ఉత్పత్తి నవంబర్లో నాలుగు నెలల్లోనే అత్యధిక స్థాయికి చేరుకుంది మన దేశ పారిశ్రామిక ఉత్పత్తిలో 20% ఉండే మౌలిక సదుపాయాల ఉత్పత్తికి సంబంధించి ఎనిమిది మూల రంగాల్లో ఆరింటిలో పెరుగుదల కనిపించినట్లు వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలియచేసింది. సిమెంట్, బొగ్గు, ఉక్కు, విద్యుత్ శుద్ధి ఉత్పత్తులు ఎరువులు రంగంలో సానుకూలమైన పెరుగుదల కనిపించింది. ఎనిమిది మూల పరిశ్రమల సూచి నవంబర్లో 4.3% మేరకు పెరిగిందని, అక్టోబర్లో ఇది 3.7 ఉందని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలియచేసింది. బొగ్గు ఉత్పత్తి 7:30 శాతం పెట్రోలియం రిఫైనరీ ఉత్పత్తులు 2.9% ఎరువులు రెండు శాతం మేరకు పెరుగుదల సాధించగా ఉక్కు 4.8% సిమెంటు 13 శాతం మేరకు పెరుగుదల సాధించాయి.

**ONOS:** ప్రభుత్వం ఈరోజు నుంచి వన్ నేషన్ వన్ సబ్స్క్రిప్షన్ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది ప్రభుత్వ నిధులతో నడిచే ఉన్నత విద్యాసంస్థలు విశ్వవిద్యాలయాలు ఐఐటీలతో సహా వివిధ సంస్థల్లో విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ప్రచురితమయ్యే పరిశోధన పత్రాలు పత్రికలు దీనితో అందుబాటులోకి రానున్నాయి.. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఇంజనీరింగ్ వైద్యం గణితం మేనేజ్మెంట్ సోషల్ సైన్సెస్ మొదలైన రంగాలకు సంబంధించిన 130400కు పైగా అంతర్జాతీయ జర్నల్స్ ఈ పథకం మొదటి భాగంలో పరిశోధన విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి. ఈ పథకం మలిదశలో ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థలకు కూడా ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని తరువాత దశలో దేశంలో పరిశోధనలో ఆసక్తి కలవారు అందరికీ కూడా ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువస్తామని ముఖ్య శాస్త్రీయ సలహాదారు ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూది తెలియచేశారు మూడేళ్లపాటు 6000 కోట్ల రూపాయల బడ్జెట్తో నడిచే ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జాతీయ కన్సోర్షియం నడిపిస్తుంది. పరిశోధన పత్రాలు రచించే వారికి కూడా ప్రచురణలో మద్దతు అందించేందుకు ఏడాదికి 150 కోట్ల రూపాయలను కేటాయించనున్నారు.

**MANIPUR**: మణిపూర్ లో జాతి విద్వేషాల కారణంగా నిర్వాసితులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం కోలేటరల్ అవసరం లేని రుణాలను మంజూరు చేయనుంది ముఖ్యమంత్రి పారిశ్రామిక మద్దతు పథకం కింద 50వేల రూపాయల వరకు రుణాలు అందచేయనున్నట్లు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ నిన్న ఇంఫాల్ లో ప్రకటించారు. ప్రభుత్వం ఈ పథకం కింద ఇప్పటికే నాలుగు వందల ఇరవై ఆరు మంది నిర్వాసితులైన వారికి రుణాలు అందజేస్తుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

**GANGA**: జాతీయ గంగా ప్రక్షాళన మిషన్లో భాగంగా ఉత్తరప్రదేశ లోని మాణిక్ పూర్ చందులీలో ప్రాజెక్టులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 252 కోట్ల రూపాయలు విలువచేసే ప్రతిపాదనలను ఆమోదించింది. జాతీయ గంగా ప్రక్షాళన కమిషన్ 59వ కార్యవర్గ సమావేశం డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ మీత్తల్ అధ్యక్షతన నిన్న జరిగింది గంగానది పరిరక్షణ పునరుజ్జీవానికి సంబంధించిన అనేక కొత్త ప్రాజెక్టులను ఈ కమిటీ ఆమోదించింది గంగా నదిలో పరిశుభ్రతను పెంచి సుస్థిరమైన అభివృద్ధి చేపట్టి పర్యావరణ సాంస్కృతిక ప్రాముఖ్యతను కాపాడేందుకు ఈ ప్రాజెక్టులు తోడ్పడతాయని కమిటీ తెలియచేసింది.

**GROUND WATER:** మన దేశంలో భూగర్భ జలాల రీఛార్జ్ గత ఏడాది కాలంలో 15 బిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు పెరిగినట్లు జల శక్తి మంత్రిత్వ శాఖ తెలియజేసింది. భూగర్భ జలాల వెలికితీత 2024లో మూడు బిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు తగ్గింది జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్ నిన్న 2024 సంవత్సరానికి గాను భూగర్భ జలాల వనరుల అంచనా నివేదికను విడుదల చేశారు. వార్షికంగా 446 బిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు భూగర్భ జలాల రీఛార్జ్ జరుగుతున్నట్లు ఈ నివేదిక వెల్లడించగా 245 బిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు నీటిని భూమి నుంచి వెలికి తీస్తున్నారని కేంద్ర భూగర్భ జల బోర్డు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు సంయుక్తంగా నిర్వహించిన అంచనా నివేదిక తెలియజేసింది.

**WEATHER**: దేశంలో అనేక ప్రాంతాల్లో తీవ్రమైన చలి నెలకొన్నట్లు భారత వాతావరణ శాఖ తెలియజేసింది. రానున్న రెండు మూడు రోజుల్లో పశ్చిమ హిమాలయ ప్రాంతంలో అక్కడక్కడ వర్షం మంచుపాతం కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. పంజాబ్ హర్యానా చండీగఢ్ ఢిల్లీ ఉత్తరప్రదేశ్లో పొడి వాతావరణం నెలకొంటుంది హిమాచల్ ప్రదేశ్ అస్సాం మేఘాలయ నాగాలాండ్ మణిపూర్ మిజోరం త్రిపురలో రాత్రి తెల్లవారుజామున దట్టమైన పొగమంచు అలుముకుంటుందని ఉత్తరాఖండ్ రాజస్థాన్ హిమాచల్ ప్రదేశ్ లో కూడా ఇదే పరిస్థితి నెలకొంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**TRAINS-DELAYED:** ఉత్తర భారత దేశంలో దట్టమైన పొగ మంచు అలుముకోవడంతో అనేక రైలు సేవలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఘట్టమైన పొగ మంచు కారణంగా దృక్కో చరత తగ్గిపోవడంతో రైలు సేవలు ఆలస్యంగా నడుస్తున్నాయి ఢిల్లీకి రావలసిన 22 రైళ్లు కనీసం రెండు గంటల పాటు ఆలస్యంగా నడుస్తున్నాయని వాటిల్లో అయోధ్య ఎక్స్ప్రెస్ పాతాళ కోర్ట్ ఎక్స్ప్రెస్ సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ తెలంగాణ ఎక్స్ప్రెస్ GONDWANA ఎక్స్ప్రెస్ పద్మావతి ఎక్స్ప్రెస్ రైలు ఉన్నాయని భారత రైల్వే శాఖ తెలిపింది. రైలు

ప్రయాణం చేసేవారు ముందుగా వాతావరణ సూచన రైళ్ల వేళల్లో తాజా మార్పుల గురించి తెలుసుకొని అనంతరం స్టేషన్ కి రావాలని రైల్వే శాఖ సూచించింది.

**ZIMBABWE-DEATH PENALTY:** Zimbabweలో మరణశిక్షను రద్దు చేస్తూ ఆ దేశ అధ్యక్షుడు ఒక కొత్త చట్టంపై సంతకాలు చేశారు. పార్లమెంట్ లో ఈ చట్టంపై సానుకూలంగా వోటింగ్ జరిగిన అనంతరం అధ్యక్షుడు ఎమర్సన్ నంగ్వాగ్వ ఈ చట్టానికి తుది ఆమోదముద్ర వేశారు. Zimbabweలో 2005 నుంచి మరణశిక్ష అమలు చేయనమ్మటికీ, కోర్టులు హత్యా నేరంవంటి తీవ్రమైన నేరాలకు మరణశిక్ష విదిస్తూనే ఉన్నాయి. న్యాయం, మానవత్వం కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని ఆ దేశ న్యాయ శాఖ మంత్రి చెప్పారు. 1960 దశకంలో స్వాతంత్ర్య సమరంలో మరణశిక్ష ఎదుర్కోవలసిన Zimbabwe అధ్యక్షుడు, అది జైలు శిక్షకి మారడంతో తప్పించుకున్నారు, అప్పటి నుంచి మరణ శిక్షకి వ్యతిరేకంగా ఆయన ఉద్యమం చేస్తూనే ఉన్నారు.

**ZIMBABWE-DEATH PENALTY**

Zimbabwe's President Emmerson Mnangagwa has signed a new law ending the death penalty in the country. The move follows a recent vote in parliament to scrap capital punishment. Although Zimbabwe hasn't executed anyone since 2005, courts continued to issue death sentences for serious crimes like murder. Zimbabwe's Minister of Justice Mr. Ziyambi Ziyambi called the change a sign of Zimbabwe's commitment to justice and humanity. President Mnangagwa has long opposed capital punishment. In the 1960s, he was sentenced to death for attacking a train during the fight for independence, but his sentence was changed to 10 years in prison.

**TRAINS-DELAYED**

The movement of several trains has been affected as dense fog has engulfed the northern region of the country, causing low visibility. According to Indian Railways, as many as 22 Delhi-bound trains have been delayed by up to two hours. These include the Ayodhya Express, Patalkot Express, Kaifiyat Express, Sampark Kranti Express, Gondwana Express, Telangana Express, and Padmavat Express. Passengers are advised to check the latest status of the trains before arriving at the station to board them.

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast cold day conditions over Punjab, Haryana, Chandigarh, Delhi, and Uttar Pradesh today. Parts of Himachal Pradesh, Assam, Meghalaya,

Nagaland, Manipur, Mizoram, and Tripura can experience dense fog in the night and morning hours during the next 2-3 days. The weather office has also predicted ground frost conditions in Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, and Tripura today. IMD said there will be no significant changes in the minimum temperatures over the Western Himalayan region and the plains of Northwest India during the next 24 hours but can witness a gradual rise of 2-5 degrees Celsius thereafter. Minimum temperatures over Central India are likely to remain the same for the next 5 days. The met department further predicted a fall in minimum temperatures by 2 to 3 degrees Celsius over East India during the next 24 hours and in Maharashtra during the next 3 days. The minimum temperature of Gujarat is likely to rise by 2-3 degrees Celsius in the coming 5 days.

**GROUND WATER - REPORT**

The total annual groundwater recharge in the country has increased by 15 Billion Cubic Meter substantially and extraction has declined by three Billion Cubic Meter in 2024. Union Jal Shakti Minister C R Patil today released the Dynamic Ground Water Resource Assessment Report for the year 2024. According to reports the total annual groundwater recharge has been assessed as over 446 Billion Cubic Meter. The annual groundwater extraction for all uses is over 245 Billion Cubic Meter. The report highlights that 100 per cent of ground water samples in North-Eastern States are in an excellent category for irrigation. The assessment was carried out jointly by the Central Ground Water Board and States and Union Territories. The Ministry said, out of the total six thousand 746 assessment units in Blocks, Mandals and Talukas, more than 73 per cent assessment units are categorized as Safe and around three per cent assessment units as Critical.

**Rev:ONOS**

The Government has launched the "One Nation, One Subscription" scheme starting today.This initiative aims to provide seamless access to a wide range of digital knowledge resources, including research papers, journals, and academic content, under a single subscription platform. The scheme is expected to benefit students, researchers, and institutions across the country by eliminating multiple subscription barriers and ensuring equitable access to knowledge.Over 1.8 crore students from Government funded higher education institutions, including universities and IITs, will have access to research papers, published in top journals across the world . More than 13 thousand 400 international journals covering science, technology, engineering, medicine, mathematics, management, social sciences and humanities are being made available to researchers under the first phase of the initiative.

The Principal Scientific Adviser Prof. Ajay Kumar Sood said, in the subsequent phases of ONOS, expansion of access to private higher educational institutions and ultimately to all individuals in the country who need such access can be taken up.

**(BYTE : AJAY KUMAR SOOD)**

The ONOS scheme with a budget of six thousand crore rupees for a period of three years is a centrally negotiated and centrally funded National Consortium for electronic journal subscriptions. It will also provide central funding support of 150 crore rupees per year for beneficiary authors to

publish in selected good quality Open Access journals.

**DAY CORE INDUSTRIES DATA**

India’s infrastructure output, which constitutes about two-fifths of the country’s industrial production, surged to a four-month high in November. This growth was driven by an increase in six of the eight core sectors during the month.The production of Cement, Coal, Steel, Electricity, Refinery Products and Fertilizers recorded positive growth. According to provisional data released by the Ministry of Commerce and Industry, the index of eight core industries rose by 4.3% in November, up from 3.7% in October. This marks a significant improvement compared to a 2.4% growth in September and a contraction of 1.5% in August. The Coal production increased by 7.5 percent, Petroleum refinery products rose by 2.9 percent, fertilizers witnessed an uptick of 2 percent, Steel increased by 4.8 percent and Cement surged by 13 percent while electricity gained 3.8 percent in November, of current fiscal year. Meanwhile, Crude oil contracted by 2.1 percent and Natural Gas declined by 1.9 percent in comparison to same month last year. The combined Index of Eight Core Industries measures the combined and individual performance of production of eight core industries which are Cement, Coal, Crude Oil, Electricity, Fertilizers, Natural Gas, Refinery Products and Steel. The Eight Core Industries comprise 40.27 percent of the weight of items included in the Index of Industrial Production. The rise in infrastructure output reflects positive momentum in the country’s industrial activity, providing optimism for continued economic recovery.

**MODI GOVERNMENT – YOUTH**:

The Central Government has launched several policies and programs aimed at fostering innovation, skill development, entrepreneurship, and technological growth to empower the country's youth. In the last ten years, the Narendra Modi government has propelled a new wave of opportunities for India’s youth. Our correspondent reports that in the first 100 days of the third term of the Modi Government, appointment letters have been issued to over 15 thousand youth for government jobs. From reimagining education through the transformative New Education Policy to nearly doubling the number of medical colleges, the government has laid the foundation for a future brimming with possibilities. Government is providing internship opportunities to one crore youth to bridge the gap between education and employment. More than one crore 42 lakh youths have been trained under Pradhan Mantri Kaushal Vikas Yojana. To address systemic issues of cheating and unfair practices in public examinations, the government introduced the Public Examinations (Prevention of Unfair Means) Act, 2024. Recognizing the importance of science and technology in India’s future, the Vigyan Dhara Scheme was launched to inspire and empower young minds to pursue careers in Science and Technology.

**MORN. VICE PREZ- NEW YEAR**:

Vice President Jagdeep Dhankhar has extended greetings to all citizens on the eve of New Year 2025. In his message, the vice President asked people to move forward with determination, nurturing democratic values with resolve to keep Nation First. He urged citizens to rededicate themselves

towards realizing the vision of Constitution makers while advancing towards Viksit Bharat at 2047.

## TRAINS-DELAYED

The movement of several trains has been affected as dense fog has engulfed the northern region of the country, causing low visibility. According to Indian Railways, as many as 22 Delhi-bound trains have been delayed by up to two hours. These include the Ayodhya Express, Patalkot Express, Kaifiyat Express, Sampark Kranti Express, Gondwana Express, Telangana Express, and Padmavat Express. Passengers are advised to check the latest status of the trains before arriving at the station to board them.

## MORN. MANIPUR-COLLATERAL FREE LOANS

The Manipur government will provide collateral free loans up to 50,000 rupees to the ethnic violence displaced people under the Chief Minister's Entrepreneurship Support Scheme (CMESS). The announcement was made by Chief Minister N. Biren Singh in Imphal yesterday. The Chief Minister said that the government has already provided loans under the scheme to around 426 displaced people to support their entrepreneurial activities. He also urged the people to apply for financial assistance under the scheme.

Addressing the media, Mr. Singh said that startups in the state, funded by the state government and running successfully, would employ violence affected displaced people and seven of them have been identified and are ready to employ 432 displaced people. Mr. Singh further said that "Under the One Family One Livelihood" scheme, loans up to 10 lakh rupees with a 30 per cent subsidy shall be provided to the targeted 5,000 beneficiaries. He also said, 745 individuals have been shortlisted so far, and 9 have already received loans. The Chief Minister also encouraged youths to apply and get benefits under the Scheme. **<><><>**

## MORN. CLEAN GANGA - PROJECTS

The Central Government has approved a project worth 272 crore rupees for Chandauli and Manikpur in Uttar Pradesh under the National Mission for Clean Ganga. The 59th Executive Committee meeting of the National Mission for Clean Ganga (NMCG), chaired by Director-General, NMCG Rajeev Kumar Mital yesterday approved several projects dedicated to the conservation and rejuvenation of the Ganga River. These initiatives are aimed at promoting the cleanliness, sustainable development, and preservation of the environmental and cultural significance of the river. Taking a significant step toward river conservation in Buxar, Bihar, the committee has also approved an ambitious project at a cost of 257 crore rupees. Under this initiative, a state-of-the-art Sewage Treatment Plant with a capacity of 50 Million litre per day and supporting structures will be constructed.